ఉండటం, అందువలనే ఏ పరిస్థితిలోనైనా విశ్రాంతిని అనుభవం చేసుకుంటున్నారు. విశ్రాంతిగా ఉన్నారు కదా లేక అప్పుడప్పుడు అవిశ్రాంతిగా కూడా ఉంటున్నారా? అయినా కానీ మధురమైన డ్రామాగా భావించండి. మేళా అయితే జరుపుకుంటున్నారు, బాబాని కలుసుకోవటం, పరివారాన్ని కలుసుకోవటం ఇలా మేళా జరుపుకునే నిర్ణయం మధురమైనది. మంచిది.

సర్వ శక్తిశాలి శ్రేష్టాత్మలకు, సమయానికి ప్రతి శక్తిని కార్యంలోకి తీసుకవచ్చే తీవ్ర పురుషార్థి పిల్లకు, సదా స్వ పరివర్తన ద్వారా సేవలో మనస్సుకి ప్రియమైన సఫలత పొందే మనస్సుతో సంతోషంగా ఉండే పిల్లలకు, సదా మనోభిరాముడైన బాబా ముందు సత్యమైన మనస్సుతో స్వయాన్ని స్పష్టం చేసుకున సఫలతా స్వరూప శ్రేష్టాత్మలకు మనోభిరాముడైన బాప్‌దాదా యొక్క మనస్పూర్వక ప్రియస్మృతులు మరియు నమస్తే.

## నిరంతర సేవాధారిగా అవ్వడానికి సాధనం - నాలుగు రకాలైన సేవలు. 6-11-87

**ఆశీర్వాదాలతో జోలెను నింపేటువంటి, విధాత, వరదాత బాప్‌దాదా తన సేవాధారి పిల్లల సేవా చార్ట్‌ను చూస్తూ మాట్లాడుతున్నారు!**

ఈరోజు విశ్వకళ్యాణకారి, విశ్వసేవాధారి బాబా తన యొక్క విశ్వసేవాధారి, సహయోగి పిల్లలని చూస్తున్నారు. ప్రతి ఒక్కరు నిరంతర సహజయోగితో పాటు వెనువెంట నిరంతర సేవాధారిగా ఎంత వరకు అయ్యారు? అని. ఎందుకంటే స్మృతి మరియు సేవ - రెండింటి (బేలన్స్) సమానత సదా బ్రాహ్మణ జీవితంలో బాప్‌దాదా మరియు సర్వబ్రాహ్మణాత్మల యొక్క ఆశీర్వాదాలకు పాత్రులుగా చేస్తుంది. ఈ సంగమయుగంలోనే బ్రాహ్మణ జీవితంలో పరమాత్మని ఆశీర్వాదాలు మరియు బ్రాహ్మణ పరివారం యొక్క ఆశీర్వాదాలు లభిస్తాయి. అందువలనే ఈ చిన్న జీవితంలో సర్వప్రాప్తులు మరియు సదాకాలిక మైన ప్రాప్తులు సహజంగా ప్రాప్తిస్తాయి. ఈ సంగమయుగాన్ని విశేషంగా ఆశీర్వాదాల యుగం అని అంటారు. అందువలనే ఈ యుగాన్నే మహాన్ (గొప్ప) యుగం అని అంటారు. స్వయం బాబా ప్రతి శ్రేష్టకర్మ, ప్రతి శ్రేష్ట సంకల్పం ఆధారంగా ప్రతి బ్రాహ్మణ పిల్లలకు ప్రతి సమయం మనస్సు నుండి ఆశీర్వాదాలు ఇస్తూ ఉంటారు. ఈ బ్రాహ్మణ జీవితం పరమాత్మ ఆశీర్వాదాల పాలన ద్వారా వృద్ధి పొందే జీవితం. భోళానాథుడైన తండ్రి ఆశీర్వాదాలతో జోలెను నింపి విశాలహృదయంతో పిల్లలకి ఇస్తున్నారు. కానీ ఆ ఆశీర్వాదాలు తీసుకోవడానికి ఆధారం - స్మృతి మరియు సేవ యొక్క సమానత. నిరంతరయోగిగా అవ్వటంతో పాటు వెనువెంట నిరంతర సేవాధారి అవ్వాలి. సేవ యొక్క గొప్పతనం సదా బుద్ధిలో ఉంటుందా?

కొంతమంది పిల్లలు సేవకి అవకాశం లభించినప్పుడు లేదా సాధనాలు మరియు సమయం లభించినప్పుడు సేవ చేస్తాము అంటున్నారు కానీ ఎలా అయితే స్మృతి అనేది నిరంతరం మరియు సహజంగా అనుభవం అవుతుందో అలాగే సేవ కూడా నిరంతరం మరియు సహజంగా

Created by Universal Document Converter

అనిపించాలి. ఈరోజు బాప్‌దాదా సేవాధారి పిల్లల సేవాచార్ట్‌ను చూస్తున్నారు. ఎప్పటి వరకు నిరంతరసేవాధారిగా అవ్వరో అప్పటివరకు సదా ఆశీర్వాదాల అనుభవీగా అవ్వలేరు. సమయప్రమాణంగా, సేవ యొక్క అవకాశం ప్రమాణంగా, ప్రోగ్రామ్ ప్రమాణంగా సేవ చేస్తున్నారు కనుక ఆసమయంలో ఆ సేవకు ఫలస్వరూపంగా బాబా నుండి మరియు పరివారం నుండి ఆశీర్వాదాలు లేదా సఫలత పొందుతున్నారు కానీ సదాకాలికంగా పొందటంలేదు. అందువలన అప్పుడప్పుడు ఆశీర్వాదాల కారణంగా సహజంగా స్వయంలో మరియు సేవలో ఉన్నతిని అనుభవం చేసుకుంటున్నారు మరియు అప్పుడప్పుడు శ్రమ చేసిన తర్వాత సఫలతను అనుభవం చేసుకుంటున్నారు ఎందుకంటే నిరంతరం స్మృతి మరియు సేవ యొక్క (బేలన్స్) సమానత లేదు. నిరంతర సేవాధారి ఏవిధంగా అవుతారు అనే సేవ యొక్క గొప్పతనాన్ని ఈరోజు చెప్తున్నాను. మొత్తం రోజంతటిలో రకరకాలుగా సేవ చేస్తున్నారు. దీనిలో 1. స్వసేవ అంటే స్వయంపై సంపన్నంగా మరియు సంపూర్ణంగా అయ్యే ధ్యాస పెట్టుకోవటం.చదువులో ఏవైతే ముఖ్య సబ్జక్టులు ఉన్నాయో వాటన్నింటిలో పాస్‌విత్‌ఆనర్ అవ్వాలి. జ్ఞానస్వరూపం, స్మృతిస్వరూపం, ధారణాస్వరూపం ఇలా అన్నింటిలో సంపన్నంగా అవ్వాలి. ఈ స్వసేవ సదా బుద్ధిలో ఉండాలి. స్వసేవ అంటే మీ సంపన్నస్వరూపం స్వతహాగానే సేవ చేస్తూ ఉంటుంది.కానీ దీనికి విధి - అటెంక్షన్ (ధ్యాస) మరియు చెకింగ్ (పరిశీలన). స్వయాన్ని పరిశీలన చేసుకోవాలి కానీ ఇతరులని పరిశీలించటం కాదు.2. విశ్వసేవ - భిన్న భిన్న సాధనాల ద్వారా, భిన్న భిన్న విధుల ద్వారా, మరియు సంబంధ, సంపర్కాల ద్వారా చేస్తున్నారు. దీని గురించి అందరికీ బాగా తెలుసు. 3. యజ్ఞసేవ - తనువు మరియు ధనం ద్వారా చేస్తున్నారు. 4. మనసాసేవ - మీ శుభభావన,శ్రేష్ఠకామన, శ్రేష్ఠవృత్తి, శ్రేష్ఠ తరంగాల ద్వారా ఏ స్థానంలో ఉంటున్నా అనేకా త్మలకు సేవ చేస్తున్నారు. దీనికి విధి - లైట్‌హౌస్ మరియు మైట్‌హౌస్ అవ్వాలి. లైట్‌హౌస్ ఒకే స్థానంలో ఉంటూ దూరదూరాలకు సేవ చేస్తుంది. అదేవిధంగా మీరందరు ఒకే స్థానంలో ఉంటూ అనేకుల సేవకు నిమిత్తం అవుతున్నారు. ఇంతగా శక్తుల ఖజానా జమ అయ్యి ఉంటే సహజంగా సేవ చేయగలరు. దీనిలో స్థూలసాధనాలు లేదా అవకాశం లేదా సమయం యొక్క సమస్య ఉండదు. కేవలం లైట్ - మైట్ (జ్ఞానం, శక్తి) ద్వారా సంపన్నంగా అవ్వాలి. సదా మనస్సు, బుద్ధి వ్యర్థం ఆలోచించటం నుండి ముక్తి అయ్యి ఉండాలి.మన్మనాభవ యొక్క మంత్రం సహజ స్వరూపంలో ఉండాలి.ఇలా ఈ నాలుగు రకాలైన సేవ నిరంతసేవాధారిగా తయారుచేయదా? ఈ నాలుగు రకాలైన సేవలలో ప్రతి సమయం ఏదోక సేవ చేస్తూ ఉంటే సహజంగా నిరంతరసేవాధారిగా అయిపోతారు మరియు నిరంతరం సేవలలో ఉపస్థితులై ఉన్న కారణంగా మరియు సదా బిజీగా ఉన్న కారణంగా సహజంగా మాయాజీత్‌గా అయిపోతారు.నాలుగు రకాలైన సేవలలో ఏ సమయంలో ఏ సేవ చేయాలో ఆ సేవ చేయండి కానీ సేవతో ఒక సెకను కూడా వంచితంగా ఉండకండి. 24 గం॥లు సేవాధారిగా అవ్వాలి. 8 గంటలు యోగిగా మరియు 8 గంటలు సేవాధారిగా అవ్వటం కాదు, నిరంతర సేవాధారిగా అవ్వాలి.సహజమే కదా? ఏ సేవ లేకపోయినా స్వసేవ కూడా మంచిదే. ఏ సమయంలో ఏ అవకాశం లభిస్తే ఆ సేవ చేయండి.

కొంతమంది పిల్లలు శరీరం కారణంగా లేదా సమయం లభించని కారణంగా మేము సేవ చేయటంలేదు అని అంటున్నారు. కానీ ఒకవేళ నాలుగు రకాలైన సేవలలో ఏ సేవలో Created by Universal Document Converter

అయినా విధిపూర్వకంగా బిజీగా ఉంటే సేవయొక్క సబ్జెక్టులో మార్కులు జమ అవుతూ ఉంటాయి మరియు ఈ లభించిన నెంబర్ అంతిమ ఫలితంలో కూడా జమ అయిపోతుంది. ఎలా అయితే వాణీ ద్వారా సేవ చేసేవారికి మార్కులు జమ అవుతాయో అదేవిధంగా యజ్ఞసేవ, స్వసేవ, మనసాసేవ వీటికి కూడా అంతగానే గొప్పతనం ఉంది. వీటికి కూడా అన్ని మార్కులు జమ అవుతాయి ప్రతి సేవకి నెంబర్ ఉంటుంది కానీ ఎవరైతే నాలుగు రకాలైన సేవలు చేస్తారో వారికి మొదటి నెంబర్ లభిస్తుంది మరియు ఎవరైతే ఒక సేవ లేదా రెండు సేవలు చేస్తారో వారికి నెంబర్ కూడా దాని ప్రకారమే లభిస్తుంది. ఒకవేళ నాలుగు రకాలుగా సేవ చేయలేకపోయినా రెండు రకాలుగా సేవ చేసినా కూడా నిరంతరసేవాధారియే. నిరంతరం సేవ చేయటం వలన నెంబర్ పెరుగుతుంది. అందువలనే బ్రాహ్మణజీవితం అంటే నిరంతరసేవాధారి మరియు నిరంతర సహజయోగి అవ్వాలి.

స్మృతి యొక్క ధ్యాస పెట్టుకుంటున్నారు కదా, సదా స్మృతి యొక్క సంబంధం జోడించబడే ఉండాలి అని అదేవిధంగా సేవలో కూడా సదా సంబంధం జోడింపబడి ఉండాలి.ఎలా అయితే స్మృతిలో రకరకాలైన స్థితుల యొక్క అనుభవం చేసుకుంటున్నారు అంటే అప్పుడప్పుడు బీజరూపస్థితి, ఫరిస్తాస్థితి, మననస్థితి, అప్పుడప్పుడు ఆత్మిక సంభాషణ చేయటం ఇలా స్థితులనేవి రకరకాలుగా ఉంటున్నప్పటికీ కూడా వాటిని స్మృతి యొక్క సబ్జెక్టులో, నిరంతర స్మృతిలో లెక్కిస్తున్నారు. అదేవిధంగా సేవలో కూడా రకారకాలైన రూపాలు ఉన్నాయి కానీ సేవ లేకుండా జీవితం ఉండకూడదు. శ్వాస శ్వాసలో స్మృతి మరియు శ్వాస శ్వాసలో సేవ ఉండాలి దీనినే సమానత అంటారు. అప్పుడే ప్రతి సమయం ఆశీర్వాదాల ప్రాప్తిని సదా అనుభవం చేసుకుంటూ ఉంటారు మరియు మనస్సు నుండి స్వతహాగానే ఈ మాట వస్తుంది –మేము ఆశీర్వాదాలతోనే పాలింపబడుతున్నాము మరియు ఎగిరేకళ యొక్క అనుభవంతో ఎగురుతున్నాము అని. శ్రమ నుండి, యుద్ధం నుండి విడిపించబడతారు. “ ఏమిటి ” “ ఎందుకు ” “ ఏవిధంగా ” – ఈ ప్రశ్నల నుండి ముక్తి అయ్యి సదా ప్రసన్నంగా ఉంటారు. సఫలతను సదా జన్మసిద్ధ అధికార రూపంలో అనుభవం చేసుకుంటారు.ఏమౌతుందో తెలియదు, సఫలత లభిస్తుందో, లభించదో తెలియదు, మేము ఇక ముందు నడవగలమో, నడవలేమో తెలియదు ఇలా తెలియదు అనే సంకల్పాన్ని పరివర్తన చేసుకుని మాస్టర్ త్రికాలదర్శి స్థితిని అనుభవం చేసుకుంటారు.విజయం లభించే ఉంది అనే నిశ్చయం మరియు నషా సదా అనుభవం అవుతుంది. ఇవే ఆశీర్వాదాలు పొందిన దానికి గుర్తులు. అర్ధమైందా?

బ్రాహ్మణ జీవితంలో, మహాన్ యుగంలో బాప్‌దాదా యొక్క అధికారి పిల్లలుగా అయినప్పటికీ శ్రమ చేయాల్సి వస్తుంది, సదా యుద్ధస్థితిలో జీవితం గడపటం ఇలా పిల్లల శ్రమ యొక్క జీవితం బాప్‌దాదా చూడలేకపోతున్నారు అందువలనే నిరంతర యోగి మరియు నిరంతరసేవాధారిగా అవ్వండి.అర్ధమైందా? మంచిది.

**నిరంతరయోగీ ఆత్మలకు, నిరంతర సేవాధారి శ్రేష్టాత్మలకు, సదా త్రికాలదర్శి అయ్యి సఫలత యొక్క అధికారాన్ని అనుభవం చేసుకునేవారికి, సదా ప్రసన్నచిత్తులుగా ఉండే వారికి, సంతుష్టంగా ఉండే శ్రేష్టాత్మలకు, ప్రతి సెకను ఆశీర్వాదాలను అనుభవం చేసుకునే పిల్లలకు విధాత మరియు వరదాత బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter